# Kho kho team selected for South zone Inter University Tournament

తేది:21.12.2019

ద్రావిడ విశ్వవిద్యాలయ ఖో-ఖో (పురుషుల) జట్టు 12 మంది క్రీడాకారులతో సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్‌లో పాల్గొననుంది. కర్ణాటక రాష్ట్రం కువెంపు యూనివర్శిటీ, శంకరగట్టా వారి ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరిగే ఇంటర్ యూనివర్శిటీ స్థాయి టోర్నమెంట్‌లో ద్రావిడ విశ్వవిద్యాలయం జట్టు పాల్గొంటుందని ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ విభాగాధిపతి ఆచార్య జె.వి.సత్యవాణి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు వర్శిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్రీనివాసకుమార్ గారు శుభాకాంక్షలు తెలిపారు. వర్శిటీ తరపున అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజయంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.

